# Annamayya Keerthanas Kanti Sukravaaramu in Telugu

## Annamayya Keerthanas Kanti Sukravaaramu - Telugu Lyrics (Text)

Annamayya Keerthanas Kanti Sukravaaramu - Telugu Script

రచన: అన్నమాచార్య

కంటి శుక్రవారము గడియ లేడింట |
అంటి అలమేల్మంగ అండనుండే స్వామిని ||

సొమ్ములన్నీ కడబెట్టి సొంపుతో గోణముగట్టి |
కమ్మని కదంబము కప్పు కన్నీరు |
చెమ్మతోను వేష్టువలు రొమ్ముతల ముల్జట్టి |
తుమ్మెద మైచాయతోన నెమ్మదినుండే స్వామిని ||

పచ్చకప్పురమే నూరిపసిడి గిన్నెలనించి |
తెచ్చి శిరసాదిగ దిగనలది |
అచ్చెరపడి చూడనందరి కనులకింపై |
నిచ్చమల్లె పూవువలె నిటుతానుండే స్వామిని ||

తట్టుపునుగే కూరిచిచట్టలు చేరిచినిప్పు |
పట్టి కరిగించు వెండి పళ్యాలనించి |
దట్టముగ మేను నిండపట్టించి దిద్ది |
బిట్టు వేడుక మురియు చుండేబిత్తరి స్వామిని ||



http://godvenkateshwara.blogspot.com/